# తెలంగాణ కానుక

తెలుగు దినపత్రిక

www.telanganakanuka.com

RNI NO:TELTEL/2023/85625

హైదరాబాద్ - రంగారెడ్డి

శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | సంపుటి : 4 | సంచిక : 246 | పేజీలు : 8 | వెల : రూ.4



**విలేకరులు కావలెను**

జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారికి సువర్ణ అవకాశం కలం కంటే శక్తివంతమైన ఆయుధం లేదు.... రండి మాతో కలిసి నిజాన్ని ప్రజలకు చేరవేరుద్దాం..... తెలంగాణ కానుక తెలుగు దినపత్రికకు జిల్లా మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను అనుభవం గల వారికి ప్రాధాన్యం

8008887362


## ఎగుమతి కేంద్రాలుగా

# 31 జిల్లాలు

- సమ్మిళిత ఎగుమతి వృద్ధిలో తెలంగాణ
- 31 జిల్లాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
- వ్యవసాయ, హస్తకళల ఉత్పత్తులకు ఊతం కల్పించే దిశగా అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించేందుకు మార్గం
- హనుమకొండ, భువనగిరి మాత్రం దూరం




**హైదరాబాద్**

ప్రపంచస్థాయి కెపాసిటీ కలిగిన ఉత్పత్తులు, సేవలను గుర్తించి స్థానిక ఉత్పత్తిదారులను ఇంటర్నేషనల్ మార్కెట్లతో కనెక్టివిటీ చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాను ఒక మంచి ఎక్స్‌పోర్ట్ సెంటర్‌గా మార్చే సమ్మిళిత ఎగుమతి వృద్ధి కార్యక్రమం కింద, రాష్ట్రంలోని 31 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం సెలెక్ట్ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి - మిగతా3లో



## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

- బీజేపీపై రాహుల్‌గాంధీ ఫైర్
- బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
- పోలీసుల చర్యల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారని రాహుల్‌గాంధీ వ్యాఖ్య
- యువత గొంతును అణచివేసే ప్రభుత్వాలు ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరిక

## మంత్రివర్గం నుంచి

# కొండా బర్తరఫ్

- తక్షణం కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ లేఖ పంపిన సీఎం
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో బర్తరఫ్ నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి సిఫార్సును ఆమోదించిన గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా
- రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి నియమాకం
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద

**హైదరాబాద్**

రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని లేఖను పంపడంతో ఆయన ఆమోదం తెలిపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించినట్లైంది. అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని - మిగతా3లో



## రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు

రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదని వివరణ అధిష్ఠానానికి ఇచ్చిన లేఖను మీడియాకు ఇచ్చిన సురేఖ



## క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

- ఘర్షణలకు చర్చలు, దౌత్యమే మార్గం’
- భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు
- ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలన్న ప్రధాని మోదీ.. బెల్జియం మధ్య కీలక ఒప్పందాలు



# అభివృద్ధిని అడ్డుకుంటున్నారు



- గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు
- మురుగు సమస్య లేకుండా చేస్తాం
- పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం - చేసి చూపిస్తాం
- హైదరాబాద్‌లో రెండో భారీ స్టీల్ ఫ్లై ఓవర్ ప్రారంభం
- చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామన్న సీఎం

**హైదరాబాద్**

గత సర్కార్ చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సకాలంలో నిధులు ఇవ్వలేదన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వేగంగా వంతెన నిర్మాణం పూర్తి చేసిందని తెలిపారు. చంచల్‌గూడ-సంతోష్‌నగర్ రెండో స్టీల్ ఫ్లైఓవర్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ఈ ప్రాంతమంతా ఓల్డ్ సిటీ కాదని ఇది ఒరిజినల్ సిటీ అని కొనియాడారు. ఒకప్పుడు హైదరాబాద్ నగర ప్రజలు ఈసీ, మూసీ నది నీళ్లు తాగేవారని, హైదరాబాద్‌కు విదేశీయులు ఎవరు వచ్చినా చార్మినార్ వద్ద షాపింగ్‌కు వస్తారని గుర్తు చేశారు. పాతబస్తీలోని ప్రతి గల్లీ, అణువణువు తనకు తెలుసునని స్పష్టం చేశారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ - మిగతా3లో




## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

- మన వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తేనే!
- పోటీ దేశాల కంటే భారత్‌కు మెరుగైన టారిఫ్ రేట్లు ఇవ్వాలని అమెరికాకు స్పష్టం
- అనుకూల నిబంధనలు ఖరారైన వెంటనే బీటీఏ తుది వివరాలు ప్రకటిస్తామని పీయూశ్ గోయల్ వెల్లడి

# రైతుల కోసం పాదయాత్ర చేస్తా

- రైతు డిక్లరేషన్ హామీలేమయ్యాయి?
- కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలి
- ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశాం
- మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారు.
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నల్లగొండ:**

గతంలో నీళ్ల కోసం కోదాడ నుంచి హాలియా వరకూ కేసీఆర్ పాదయాత్ర చేశారని, ఇప్పుడు వినాయక చవిత లోపల నీటి షెడ్యూల్‌ను విడుదల చేయకపోతే అదే కోదాద నుంచి హాలియా వరకూ తాను పాద్రయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశామని విమర్శిం చారు కేటీఆర్ గురువారం, నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ - మిగతా3లో

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్ఐఆర్ పెట్టినా భయపడేది లేదు



- హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణపై వివాదం
- దళితుల కోసం గొంతెత్తిన రాహుల్‌ను భయపట్టేందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్న మల్లికార్జున ఖర్గే
- ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామంటూ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలు
- హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేం
- “రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు
- విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు.

# ఎగుమతి కేంద్రాలుగా 31 జిల్లాలు

-మొదటిపేజీ తరువాయి

దానికి సంబంధించిన సమాచారాన్ని పంపించింది. గతంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి స్కీమ్? ఉండగా దానిని విస్తరించి ఎగుమతి కేంద్రాల జిల్లాలు (డిస్ట్రిక్ట్ ఎక్స్పోర్ట్ హబ్) అనే మంటి ప్రోగ్రామ్?ను చేపట్టింది. గత జూన్‌లో ప్రారంభించిన ఈ స్కీమ్? కింద అమలు కోసం జిల్లాలు-అనువైన ఉత్పత్తుల జాబితాను కేంద్రం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు జిల్లాల ప్రత్యేకతలను పంపింది. హనుమకొండ, యాదాద్రి భువనగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాలు ఈ పథకం కింద ఎంపిక అయ్యాయి.

ఏం చేస్తారంటే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంస్థలు, పరిశ్రమలను ఒకే ప్లాట్?ఫామ్?పైకి తెచ్చి ఇంటర్నేషనల్ మార్కెట్లతో అనుసంధానించడం ద్వారా ఉపాధి కల్పనకు మరింత ఉపయోగకరంగా ఊతమిచ్చేందుకు ఇది తోడ్పాటును అందించనుంది. ప్రతి జిల్లా నుంచి ప్రత్యేకమైన ఉత్పత్తులను ఎంపిక చేసి, వాటికి బ్రాండ్ గుర్తింపు కల్పించి, ఎక్స్?పోర్ట్? చేసేందుకు ప్రోత్సహిస్తారు. దీని కింద రాష్ట్రస్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటు చేస్తారు. జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రారంభించి ప్రక్రియను చేపడతారు.

**జిల్లాలు ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు**

ఆదిలాబాద్ : డోక్రా కళోత్పత్తులు, ఫర్నిచర్, సోయాబీన్, పత్తి
కుమురంభీం ఆసిఫాబాద్ : పత్తి, చిరుధాన్యాలు
నిర్మల్ : పసుపు, నిర్మల్ బొమ్మలు, చిత్రాలు
మంచిర్యాల : మామిడి, పత్తి
జగిత్యాల: మామిడి, పసుపు, బియ్యం, బంగారు ఆభరణాలు
కరీంనగర్ : బియ్యం, కరీంనగర్ వెండి ఫిలిగ్రీ, గ్రానైట్
పెద్దపల్లి : కలప ఫర్నిచర్, బయో ఫ్యూయల్
రాజన్న సిరిసిల్ల : చేనేత, పవర్‌లూమ్ వస్త్రాలు
జయశంకర్ భూపాలపల్లి : మిరప, చెక్క కళాకృతులు
నిజామాబాద్ : పసుపు, బియ్యం, విత్తనాలు, చక్కెర
కామారెడ్డి : ఆయిల్‌పామ్, కోడి మాంసం, కోడిగుడ్లు
వరంగల్ : చేనేత తివాచీలు, మామిడి, బియ్యం, మొక్కజొన్న, రెడీమేడ్ వస్త్రాలు
జనగామ : బియ్యం, ఇత్తడి కళాఖండాలు, పెంబర్తి లోహకళ
మహబూబాబాద్ : మామిడి, మిరప, పసుపు
ములుగు : మిర్చి పంట
ఖమ్మం : మామిడి, మిరప, గ్రానైట్, బొగ్గు
భద్రాద్రి కొత్తగూడెం : స్పాంజ్ ఐరన్, అటవీ ఉత్పత్తులు, మిర్చి
నల్గొండ : బియ్యం, పత్తి
సూర్యాపేట : పండ్లు, సిమెంట్
మహబూబ్‌నగర్ : మామిడి, జొన్న, జనరల్ ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, ఖనిజాలు
నాగర్‌కర్నూల్ : మామిడి, వేరుశెనగ, రెడీమేడ్ వస్త్రాలు
నారాయణపేట : చేనేత చీరలు, వస్త్రాలు
జోగులాంబ గద్వాల : చేనేత చీరలు
వనపర్తి : మామిడి, వేరుసెనగ
హైదరాబాద్ : రత్నాలు, ఆభరణాలు, ముత్యాలు
మేడ్చల్-మల్కాజిగిరి : బయోటెక్ ఉత్పత్తులు
రంగారెడ్డి : మామిడి, బిస్కెట్లు, ఆహారశుద్ధి ఉత్పత్తులు
వికారాబాద్ : కందులు, జరీ చీరలు, ఎంబ్రాయిడరీ వస్త్రాలు
మెదక్ : దుబ్బాక వస్త్రాలు, టెక్స్‌టైల్స్, కోళ్ల దాణా
సంగారెడ్డి : మామిడి, జనరల్ ఇంజినీరింగ్ ఉత్పత్తులు, విత్తనాలు
సిద్దిపేట : పత్తి, జిన్నింగ్

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి లేఖ రాయడం, దానికి గవర్నర్ ఆమోదంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది.

**పీసీసీ సీరియస్**

పరకాల టికెట్ ఆశిస్తున్న కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే హస్తం నేతలు అంటున్నారు. పరకాల సిట్టింగ్ మీూా రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత గత నెల 19న కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది.

**వాదనలు, వివరణలు**

సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ.. ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకి తాను బాధ్యురాలిని కాదని క్రమశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది.

**హస్తినకు చెందిన పంచాయితీ**

తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ హస్తినలో పార్టీ హైకమాండ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటుబ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరిచకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు.

"నన్ను బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నా కుమార్తె స్వతంత్ర మహిళ ఆమె వ్యాఖ్యలు ఆమెవే" – కొండా సురేఖ

**కీలక పదవుల్లో మార్పులు**

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

## హైకమాండ్‌ను రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి

# నన్ను బర్తరఫ్ చేయించారు

మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు. మీడియాకు ఇచ్చిన నోట్‌లో ఊరు, పేరు లేదు.

ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.



తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

"సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది" – కొండా సురేఖ

మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.

**ప్రజల్లో వ్యతిరేకత ఉంది**

మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేగా కొనసాగుతా**

క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిదని సూచించారు. తాను పునరాలోచించుకోమని చెప్పనని, పార్టీ తీరు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలని, రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని హితువు పలికారు. తనవైపు ఒక వేలు చూపితే రేవంత్‌రెడ్డి వైపు నాలుగువేళ్లు చూపుతాయని ఎద్దేవా చేశారు. ప్లాన్-బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదనిఎమ్మెల్యేగా కొనసాగుతానని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

**ఇంకా ఆలోచించుకోలేదు**

తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు.

**సంతోషంగా ఉంది**

తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. "నన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు. నా వివరణ వినకుండా నేరుగా తొలగించటం సరికాదు. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నేను తప్పు చేయలేదు. నాకు పశ్చాత్తాపం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలి. వైఎస్ఆర్ తర్వాత రేవంత్‌రెడ్డినే ఎక్కువ అభిమానించాను. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని నేనే ముందు కోరుకున్నా. నాపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నా. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదు. నా వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరం. నా కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదు"

## అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

పేరు చాలా దేశాల్లో సుపరిచితమన్న రేవంత్ రెడ్డి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ తన గళం వినిపిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. తన ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధంగా ఉంటారని కొనియాడారు. మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని, మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తైతే రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనమని, ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పామని, చేసి చూపిస్తామని, నాలాలపై ఆక్రమణలు తొలగిస్తామని, మురుగు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

"మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తయితే.. రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనం. ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశాం. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం చేసి చూపిస్తాం. నాలాలపై ఆక్రమణలు తొలగిస్తాం. మురుగు సమస్య లేకుండా చేస్తాం. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటాం. కొన్ని శతాబ్ధాలుగా ఈ నగరంలో హిందూ- ముస్లింలు కలిసి జీవిస్తున్నారు. హిందూ- ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోంది" – రేవంత్ రెడ్డి, సీఎం

**గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు**

కొన్ని శతాబ్ధాలుగా ఈ నగరంలో హిందూ- ముస్లింలు కలిసి జీవిస్తున్నారని, హిందూ-ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోందని, మూసీ పునరుజ్జీవనం చేపడితే బీజేపీ నేతలు తప్పు పడుతున్నారని వెల్లడించారు. యూపీలో గంగానది, గుజరాత్‌లో సబర్మతి నది ప్రక్షాళన చేపట్టలేదా?, గంగా, సబర్మతి ప్రాజెక్టులను ప్రశంసించిన నేతలు మూసీ ప్రక్షాళనను ఎందుకు తప్పుపడుతున్నారు నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారని విమర్శించారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**

తననెవవరూ బెదిరించవద్దని, బెదిరిస్తే భయపడనని అన్నారు. స్నేహంతో మాత్రమే తనని గెలవగలరని హితవు పలికారు. తాను ఎవరికీ గులామ్‌ను కాదని దోస్తీకి మాత్రమే గులామ్‌నని సూచించారు. స్నేహం కోసం ఏదైనా చేసే వ్యక్తిని తానని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి గెలుపోటములు సహజమని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ఒవైసీ హాట్ కామెంట్స్**

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నందుకే తాము కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. రేవంత్ రెడ్డిని ఆయన స్టైల్?లోనే పరిపాలన చేయాలని ఒవైసీ సూచించారు. ఇంకా ప్రజల్లోకి రావాలని ఆయన కోరారు. రేవంత్ పాలనలో హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరారు.

**30 నిమిషాల సమయం ఆదా**

చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభంతో చంచల్ గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి. 30 నిమిషాల వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుంది. మొత్తం 3.3 కి.మీ. పొడవురూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణంతో నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఒవైసీ ఆస్పత్రి వరకు ఆటంకం లేకుండా ప్రయాణించవచ్చు.

## రైతుల కోసం పాదయాత్ర చేస్తా

-మొదటిపేజీ తరువాయి

మేరకు కేటీఆర్ మాట్లాడుతూ.. మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. 'పచ్చని పొలాలతో ఉన్న మిర్యాలగూడ ప్రాంతంలో రైతు మహా ధర్నా ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ఆలోచించుకోవాలి. కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయి. రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ ఇచ్చిన హామీ ఏమైంది?, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ. 15 వేలు ఏమైంది?, రైతు బంధు, రైతు బీమా ఎగ్గొట్టింది ఎవరు?, పంటలకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ వాళ్ల రక్తం చల్లుతానని రేవంత్ అంటున్నారు.

కౌలు రైతులకు రైతుబంధు, వరి, పత్తికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, రూ.2,500 మద్దతు ధర ఇస్తామని ప్రకటించారని తెలిపారు. 2022లో వరంగల్‌లో నిర్వహించిన రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిన హామీలను ధర్నాలో ప్రదర్శించారు. కేసీఆర్ అప్పట్లో కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడతారని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుందని హెచ్చరించారని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా కావాలంటే పొలం దగ్గరకే వచ్చేదని, ఇప్పుడు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం, దళితబంధు పోతుందని కేసీఆర్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయని వ్యాఖ్యానించారు .

సాగర్‌లో నీళ్లు ఉన్నా పంటలకు నీళ్లు ఇవ్వాలనే సోయి జిల్లాలో ఉన్న మంత్రులకు లేదు. ఉత్తమ్ నీళ్ల మంత్రి కాదు. రైతుల కళ్లలో నీళ్లు నింపుతున్న మంత్రి. ఎంతటి కరువు పరిస్థితి ఉన్నా గతంలో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాం. నీకు ఓట్లేయడమే ఎడమ కాలువ రైతులు చేసిన తప్పా. ఓటేసిన పాపానికి రైతాంగానికి అన్యాయం చేస్తోంది. రైతులకు యూరియా కూడా దొరకడం లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మీసం మెలేసిన కొండా మురళి!

**రాజకీయంలో ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు**

**పదవులు ఉన్నా... లేకున్నా మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది**

**దేనికీ భయపడం : మురళి ట్వీట్**

**హైదరాబాద్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేసిన నేపథ్యంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మీసం మెలేయడం చర్చనీయాంశంగా మారింది. బర్తరఫ్ వార్త వెలువడిన వెంటనే గురువారం హైదరాబాద్‌లోని తమ నివాసానికి పెద్దఎత్తున చేరుకున్న మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అనుచరుల ముందుకు



వచ్చిన మురళి.. చిరునవ్వుతో కనిపించారు. మొదటి అంతస్తు బాలనీలోకి వచ్చిన మురళి.. అందరూ చూస్తుండగానే మీసం మెలేసి, ఇక వెనక్కి తగ్గేది లేదన్న సంకేతాలిచ్చారు. కొండా మురళి చేసిన ఈ సంజ్ఞకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రాజకీయంగా కక్షపూరిత చర్యలు చేపట్టినా తాము భయపడబోమని, తమ వర్గం బలం ఏందో నిరూపిస్తామన్న రీతిలో ఆయన వ్యవహరించారని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ పోరాటాన్ని ఎదురొనేందుకు సిద్ధమనే సంకేతాలిచ్చారని చెప్తున్నారు.

**అన్ని దరిద్రాలు ఒక్కటై మాపై కుట్ర**


అన్ని దరిద్రాలు ఒక్కటై తమపై కుట్రపూరితంగా రాజకీయ దాడులు చేశాయని, కానీ తాము దేనికీ భయపడేది లేదని కొండా మురళి పేర్కొన్నారు. సురేఖను మంత్రివర్గం నుంచి బర్ఫ్ చేసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు. ఈరోజు మేం ఎదుర్కొంటున్న పరిస్థితులు.. రేపు ఇంకెవరికి ఎదురవుతాయో' అని వ్యాఖ్యానించారు. 'మాకు పదవులు ఉన్నా లేకపోయినా, మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది. ప్రతి విషయానికీ మేం వెంటనే స్పందించకపోవచ్చు. కానీ, జరుగుతున్న ప్రతి ఒక్క పరిణామాన్నీ లోతుగా గమనిస్తూనే ఉంటాం' అని పేర్కొన్నారు. ఎంతటి కష్టాన్నైనా తట్టుకుంటాం. మొండిగా ఎదురెళ్తామని వ్యాఖ్యానించారు. మురళి వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి.

# వంద రోజులన్నారు.. వెయ్యి రోజులైంది

--కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన

--- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

**తాండూర్, తెలంగాణ కానుక :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు బోనస్, యూరియా పంపిణీ విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేల హామీ, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయిందని విమర్శించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం సరైన పరిష్కారం చూపడం లేదన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు పెంచుతామని ప్రకటించిన పెన్షన్లు, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై గ్రామగ్రామాన ప్రజల్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు తమ సమస్యలను నిలదీసి అడగాలని పైలట్ రోహిత్‌రెడ్డి సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా పైలట్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ఉమా శంకర్, రాజప్ప




గౌడ్,రాంలింగారెడ్డి, ఆర్ సి గౌడ్, శ్రీనివాస్, మల్కప్ప, శకుంతల, పలువురు సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగు తున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి–భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు.

ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు.

ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చియాసియా అయినా ఘర్షణలు



త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్ను. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు.

భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

**సెమీకండక్టర్లలో పరస్పర ప్రయోజనం**

అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించున్నాయి.

**‘ఈయూ–భారత్ వాణిజ్య బంధానికి ఊతం’**

భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

**రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో పర్యటన**

బార్ట్ డి వెవర్ మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చారు. 2025 ఫిబ్రవరిలో బెల్జియం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. అంతేకాదు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత బెల్జియం ప్రధానమంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఆయన వెంట బెల్జియం రక్షణ, విదేశీ వాణిజ్య మంత్రి థియో ఫ్రాంకెన్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ప్రతినిధి బృందం వచ్చింది. బెల్జియం రక్షణ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

బిహార్?లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తన స్పందనను వెల్లడించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం పారదర్శకమైన పరీక్షా విధానం కోసం మాత్రమే ఆందోళన చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే వారిపై లాఠీచార్జ్?తో పాటు ఏకే–47, పిస్టళ్లతో కాల్పులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని కలలు కన్న ఓ యువకుడి కాలికి ఏకే–47 బుల్లెట్ తగిలిందని పేర్కొన్నారు. ఆ బుల్లెట్ అతడి కాలినే కాకుండా జీవితాంతం కన్న సైనికుడిగా మారాలన్న కలను కూడా ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**‘ఇంతటి బలప్రయోగం ఎందుకు?’**

విద్యార్థుల కోరింది న్యాయమైన అవకాశాలు, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థ, తమ హక్కులేనని రాహుల్ గాంధీ అన్నారు. ఇలాంటి



డిమాండ్లతో నిరసన చేస్తున్న యువతపై లాఠీలు, తుపాకీ కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కొందరు కింది స్థాయి అధికారులపై నిందలు వేసి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్ర బలప్రయోగం ఉన్నతస్థాయి ఆదేశాల ఫలితమైనా, లేదా పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనడానికి నిదర్శనమైనా కావచ్చని వ్యాఖ్యనించారు. బిహార్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆందోళన చేస్తున్న యువతకు తాను అండగా ఉంటానని తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యువత గొంతును అణచివేసే ఏ పాలన అయినా చివరకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని, ఆ రోజు ఎంతో దూరంలో లేదంటూ బీజేపీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**పట్నాలో ఉద్రిక్త పరిస్థితులు**

బిహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పరీక్షను ఒకే దశలో నిర్వహించాలని, నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగార్థులు నిరసనలకు దిగారు. గత నెలలో ఆందోళనకారులు ముఖ్య మంత్రి నివాసం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పట్నాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. బిహార్ విద్యార్థుల ఉద్యమానికి వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఆర్?జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ యాదవ్ కూడా విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నిలిచారు. తాజాగా రాహుల్‌గాంధీ వారిని స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిని కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

## రైతు బాంధవుడు కేసీఆర్..
## రైతు ద్రోహి రేవంత్ రెడ్డి

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ధ్వజం**

**గోదావరిఖని**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు పాలకుర్తి మండలం బసంత్‌నగర్ జీఎం గార్డెన్‌లో “వ్యవసాయ విధ్వంసం?22ఏ” అంశంపై రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. “రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్ రెడ్డి” అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతుబీమాపై నిర్లక్ష్యం వహించిందని, యూరియా?డీఏపీ కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యూరియా బస్తా ?270కు రావాల్సి ఉండగా బ్లాక్‌లో ?500 వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని, వరి కొనుగోళ్లలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో నీళ్లు, కరెంటు, రైతుబంధు, సకాలంలో ఎరువులతో పాటు భూముల విలువ కూడా పెరిగిందని, ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని హరీష్ రెడ్డి అన్నారు. రైతు కన్నీళ్లతో నడిచే ప్రభుత్వం ఎంతోకాలం నిలవదని, రాబోయే ఎన్నికల్లో రైతులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేకల సమ్మయ్య యాదవ్, అల్లం నారాయణ, బండారి ప్రవీణ్, జహీద్ భాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, బక్కి కిషన్,చొప్పరి శ్రీనివాస్, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నూతి రాజకుమార్, కొండ సురేష్, పోయిల రవి, మేకల రామస్వామి, బొట్ల పోషం, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఐ .సి ప్రతిభ పోటీల్లో విజేతలు..

**జమ్మికుంట,** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థను స్థాపించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలోనూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా ఎల్ఐసి వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణములోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీ పరీక్షలు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలికలు )లో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గణేష్ ఆధ్వర్యంలో, డెవోలోప్మెంట్ ఆఫీసర్ ఏల్పుల రాజేందర్ క్విజ్ మాస్టర్ గా వ్యవహరించారు. 5 రౌండ్ల లో సాగిన ఈ పోటీలలో జమ్మికుంట సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్తులు వి.జస్వంత్, సిహెచ్.సాయి చరణ్, ప్రథమస్థానం. కాకతీయ హైస్కూల్ విద్యార్థులు వై.శ్రీకంఠసాయి, ఆర్ కౌస్తుబ్, ద్వితీయ స్థానం. విద్యోదయ విద్యార్థులు డి.అభిరూప్ లెనిన్,ఏ.రీత్విక్ లు తృతీయ స్థానం పొందారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సతీష్ కుమార్ అభినందనలు తెలియజేయగా ఈ కార్యక్రమానికి మర్రి అవినాష్, సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటాయింపుకు నోచుకోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు అందించాలి

: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్ తెలంగాణ కానుక** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా దుండిగల్ గండిమైసమ్మ మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన పేదలందరికీ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో నిర్మించినప్పటికీ ఇప్పటికీ కేటాయింపుకు నోచుకోని గృహాలను అర్హులైన పేదలకు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, ఇళ్లను వెంటనే అందించాలని కోరారు. 22–ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం 22–ఏ భూముల సమస్యలను పరిష్కరించి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## 22ఏ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

--ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి




**తాండూర్, తెలంగాణ కానుక :** వికారాబాద్ జిల్లా తాండూర్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యపై మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గ పరిధిలో రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములు 22ఏ నిషేధిత జాబితాలో చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు రాక, బ్యాంకు రుణాలు పొందలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూముల పేరుతో అర్హులైన రైతుల భూములు కూడా 22ఏ జాబితాలో చేరకుండా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. గ్రామాల వారీగా సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి, వారి భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్ఐఆర్ పెట్టినా భయపడేది లేదు

ఉత్తరాఖాండ్ హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో జరిగిన శుద్ధీకరణపై వివాదం కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదవ్వడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్?ను భయపెట్టడం, మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా కాంగ్రెస్ భయపడబోదని స్పష్టం చేశారు. ఈ మేరకు దిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు.

హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేమని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇది అంటరానితనానికి సంబంధించిన ఘటనగా అభివర్ణించారు. దళితులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై రాహుల్ నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నారని ఆయన చెప్పారు. అలాంటి నాయకుడిపై కేసులు పెట్టి ఆయన గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్?ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.

“రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు. విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు. దళితుల కోసం పోరాడుతున్న నాయకుడిని ఎఫ్ఐఆర్?లతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ భయపడదు. వాళ్లు ఎన్ని ఎఫ్?ఐఆర్?లు పెట్టాలనుకుంటే అన్ని పెట్టుకోవచ్చు. మేం వాటిని ఎదుర్కొంటాం. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్? గాంధీని ఇలా లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదు.”

# బిఆర్ఎస్ -కాంగ్రెస్ దొందూ దొందే

**సిపిఐ ధనుంజయ నాయుడు ఘాటు విమర్శ**

**(సూర్యాపేటజిల్లా)//తెలంగాణ కానుక:** బిఆర్ఎస్- కాంగ్రెస్ దొందూ దొందేనని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఘాటు విమర్శ చేశారు.గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లోజరిగిన సిపిఐ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పాలనకు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ వారు కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని, అలాగే వెయ్యి రోజులు పూర్తి అయిన సందర్భంగా సక్రమంగా అసెంబ్లీకి రాకుండా కోటి రూపాయలకు పైగా జీతం మరియు వ్యక్తిగత భద్రత ఆరోగ్యం అలాగే ఇతర అలవెన్సు లతో కలిపి 22 కోట్ల 24 లక్షల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని లేదా ప్రజాధనాన్ని తీసుకుని ప్రధాన ప్రతిపక్ష నేతగా సరైన పాత్ర పోషించలేని కేసీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ మరోపక్క నిరసన చేపట్టడం హాస్యాస్పదం గా ఉన్నదని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో రెండు పార్టీలు కూడా వైఫల్యం చెందాయని ఆయన ఆరోపించారు.దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాను అన్నది మొదలుకొని దళిత బంధు వరకు 30 వరకు వాగ్దానాలు అమలు చేయలేక చివరకు ఎమ్మెల్యేగా కూడా ఓడిపోయి ఒక రకంగా రాజకీయాల నుంచి నిష్క్రమించిన కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని మరోపక్క కేసీఆర్ వైఫల్యాల వల్లనే ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే వితంతులకు ఇచ్చే పెన్షన్ మొదలుకొని నిరుద్యోగ భృతి వరకు 6 గ్యారంటీలలో ఒక్క మహిళల ఫ్రీ బస్సు పథకం మినహా కాంగ్రెస్ పార్టీ కూడా వైఫల్యం లను సమీక్షించుకోవాలని అంతర్గత కుమ్ములాటలతో సతమవుతమవుతున్న ఆ పార్టీని ప్రజలు ఏవగించుకోవడం ప్రారంభమైందన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకొని మిగిలిన రెండు సంవత్సరాల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని లేకపోతే మూడో ప్రత్యామ్నాయం రంగంలోకి వచ్చే ప్రమాదం ముంచుకొస్తున్నదని ఒక మిత్రపక్షంగా ప్రజాపక్షంగా పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు తగ్గించుకోవాలని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన సూచించారు.సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను అధ్యక్షత వహించగా నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్



రెడ్డి పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ూా లక్ష్మి, ఏఐటియుసి ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఎస్ కే సయ్యద్ పాషా పాల్గొన్నారు.

## మంత్రి పదవికి రాజీనామా చేయండి

**సురేఖకూబ్ ఏఐసీసీ ఆదేశం?**




**న్యూ డిల్లి సెప్టెంబర్ 3:** మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఉత్కంఠ కొనసాగుతుంది. మంత్రిపదవి నుంచి సురేఖను తప్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను ఏఐసీసీ కోరినట్లు సమాచారం. ఒకవేళ కొండా సురేఖ రాజీనామా చేయకపోతే బర్తరఫ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ నుంచి రాగానే గవర్నర్‌కు సమాచారం ఇచ్చే అవకాశం ఉంది. దీనిపై తనని రాజీనామా చేయమని ఎవరూ అడగలేదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. రాజీనామా చేయడానికి తానేం తప్పు చేశానని ప్రశ్నించారు.

## ఉపాధ్యాయులను గౌరవించాలి

**- కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్**

**- టీచర్లకు ఆటల పోటీలు**

**- సందడిగా మారిన మోడ్రన్ ఇఖ్రా స్కూల్**




**భద్రాద్రి కొత్తగూడెం (తెలంగాణ కానుక):** ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవించినప్పుడే విద్యాభివృద్ధిలో ముందుకు వెళ్తారని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ ల్లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం స్కూల్ టీచర్లకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలి విజ్ఞాన కాంతులు పంచుతూ దేశ అభివృద్ధికి బాటలు వేసే భావి భారత పౌరులుగా మలిచే ఉపాధ్యాయులను గౌరవించాలని కోరారు. డాక్టర్లుగా ఇంజినీర్లుగా పోలీసులుగా రాజకీయ నాయకులుగా మలిచే టీచర్లు ఏదైనా అవసరం కలిగి వారి వద్దకు వెళ్ళితే మేము వీరి వల్లే ఈ స్థాయికి వచ్చాం అని మరచి పోయి వ్యవహరించడం బాధాకరం అన్నారు. పిన్ లాండ్ లాంటి దేశాల్లో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి కన్నా ఉన్నతంగా చూస్తారని మీ హోదా ఆస్తి అంతస్తులన్నీ చిన్నప్పుడు ఈ టీచర్లు చేయిపట్టి ఓనమాలు దిద్దించడం వల్లే అని ప్రతిఒక్కరూ గుర్తించాలని కోరారు. తులసి దాస్ చెప్పినట్లు దైవం గురువు నా ముందు నిలబడితే ముందుగా గురువుకు దండం చేస్తాను ఎందుకు అంటే ఆ గురువే దైవాన్ని గుర్తించే జ్ఞానం ఇచ్చాడని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఈ ఒక్క రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజూ ప్రతిక్షణం గురువులను గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు. పాటలతో ఉపాధ్యాయులలో జోష్... ఎప్పుడు తరగతి గదిలో పుస్తకాలతో బోధించి కనిపించే టీచర్లకు స్కూల్ యాజమాన్యం ఆటల పోటీలు పెట్టడం వల్ల వారిలో "జోష్" కనిపించింది. టీచర్లు చిన్న పిల్లలు లాగా మారిపోయి కేరింతల కొడుతూ ఆటలు ఆడడంతో పాఠశాల ఆవరణమంతా సందడిగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, విజయలక్ష్మి, సల్మా, సరస్వతీ, నసరత్, జేఫీషా, లతీఫా, అనితా, రుభీనా, నాజీయా, సుహాన, సల్మా జబీన్, శీరిషా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం,

**నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడులను ఖండిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంలి**

**(హుజూర్‌నగర్)//తెలంగాణకానుక:** హుజూర్‌నగర్.బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల నివాసంపై జరిగిన దాడులను నిరసిస్తూ బిజెపి హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై జరిగిన దాడులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి, అధికార పార్టీ అహంకారానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తే ప్రతి కార్యకర్త మరింత రెట్టించిన ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో పోరాడుతారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, అధికారం శాశ్వతం కాదు...ప్రజల తీర్పే అంతిమం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రోత్సహించడం సిగ్గుచేటని, దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ హింసకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డిపై ఉందని అన్నారు.బిజెపి కార్యాలయాలు నాయకుల ఇళ్లపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు రూరల్ మండల అధ్యక్షులు మాడుగుల లక్ష్మీనారాయణ, మఠంపల్లి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు జనిగల శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, దళిత మోర్చా నాయకులు మేళ్లచెరువు లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, యువమోర్చా అధ్యక్షుడు సతి బల్వంత్ సింగ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగానాయక్, సైదా నాయక్ మరియు మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గాడ్సే పాలసీని అనుకరిస్తున్న బిజెపి

**పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి**



**హైద్రాబాద్ సెప్టెంబర్ 3** :గాడ్సే పాలసీని బీజేపీ అనుకరిస్తుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ మధ్య బీజేపీ పార్టీ రాహుల్ గాంధీ దళిత వ్యతిరేకి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో సభలో ఖఅఎఎ మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్నారు... ఆ తరవాత బీజేపీ అనుబంధ నాయకులు సభ ప్రాంగణం ను క్లీన్ చేసారు. ఇలాంటివి చేయకూడదు అని బీజేపీ,బీజేపీ అనుబంధ సంస్థ లకు సూచన. చేశారు. ఖర్గే రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు,దళిత నాయకుడు నీ ఆయన్ని అవమానించడం కరెక్ట్ కాదు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ కామెంట్ ను కావాలనే బీజేపీ తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి బాస్ రాహుల్ గాంధీ.ఆయన ఆ కుటుంబానికి ఆ అహంకారం లేదు. అహంకారం తో ఉన్న బీజేపీ పార్టీ ఎప్పుడూ వీరికి వ్యతిరేకంగా మాట్లాడతారు,పని చేస్తారన్నారు. ూఎ,ర్ అనే భావన రాహుల్ గాంధీ కుటుంబానికి లేదు. ఖర్గే తో నడవాల్సిన సమయం లో ఆయన చేయి పట్టుకొని నడుస్తారు రాహుల్. బీజేపీ జాతీయ అధ్యక్షుదిగా బంగారు లక్ష్మణ్ ను నియమించి... మళ్ళీ ఎలా దించేయాలి అని ఆలోచన చేసి దించేసింది. అలాంటి ఆలోచన రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ కి లేదు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# జన రంజక పాలనకు వెయ్యి రోజులు..


**చింతలపాలెంలో కాంగ్రెస్ శ్రేనుల ఘన విజయోత్సవం...**

**(చింతలపాలెం మండలం)//తెలంగాణ కానుక** చింతలపాలెం: ప్రజా పాలనకు పెద్దపీట వేస్తూ, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సమావేశం నిర్వహించారు.రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, పేదలకు సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, సంక్షేమం--అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనకు, 3 సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమని మండల బిఆర్ఎస్ నాయకత్వానికి, ఇంద్రారెడ్డి సవాల్ చేశారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చెన్నకేశ




వెంకయ్య, లకావత్ సైదులు, కరణం హనుమయ్య, అమెరున్ బి దాదాబుడే, మాలావత్ శారద సామ్య నాయక్, ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు చిలకల శ్రీనివాసరెడ్డి, కాకునూరి హనిమిరెడ్డి, మోర్తాల సీతారెడ్డి, వేములూరి రంగాచారి, షేక్ మతిన్, షేక్, జానీమియా, వాంకుడోత్ హుస్సేన్, పరిమి రాంబ్రహ్మం, చింతిరాల సురేందర్, షేక్ మునాఫ్, చింతిరాల రవీందర్, శ్రీను, కిరణ్, అంజి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా పాలన ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

## గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం తెలంగాణ కానుక సెప్టెంబర్ 03** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం జరిగింది గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... మహేశ్వరం మండల కేంద్రంలోనే గంగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గంగారం సర్పంచ్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్ మహేందర్ విలేజ్ సెక్రటరీ మహేష్ వార్డ్ మెంబర్స్ ముణాత్ రవి నాయక్ మోహన్ జ్యోతి గోపి రజిత శ్రీనివాస్ లావణ్య శ్రీనివాస్ పద్మ దేవా ధర్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గొల్లూరు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మంద ఆనంద్ మాదిగ



**మహేశ్వరం తెలంగాణ కానుక సెప్టెంబర్ 03** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని గొల్లూర్, గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన కమిటీల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. గోల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మంద ఆనంద్ మాదిగ,అధికార ప్రతినిధి నక్క జనార్ధన్ మాదిగ,ఉపాధ్యక్షులు పెండ్యాల బాబు మాదిగ, ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ మాదిగ, కార్యదర్శులు డప్పు కార్యదర్శులు నాగారం విక్రమ్ మాదిగ,కార్యవర్గ సభ్యులు గోల్కొండ అర్జున్ మాదిగ.లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు మాదిగల హక్కుల ఆశయాల సాధన కోసం ముందుకు సాగవలసిన అవసరం ఉంది అన్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేయాలని సూచించారు సమాజంలో విద్య ఉపాధి సామాజిక ఆర్థిక రంగాలలో మాదిగల్ లో మరింత అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు ముందుకు సాగుతూనే జాతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేసే ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయాలని ఆశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి నడికుడా అర్జున్ మాదిగ నరసింహ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సెప్టెంబర్ 10 లోగా బోనస్ వచ్చే వరి రకాలను రైతులు ఆన్లైన్ చేసుకోవాలి.

**-వ్యవసాయ అధికారి కే.రాజు.**



**బయ్యారం,తెలంగాణ కానుక,సెప్టెంబర్ 3.** మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు బయ్యారం రైతువేదికలో విత్తన,ఎరువుల విక్రయదారులతో అవగాహన వర్క్‌షాప్ ను మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీడ్ సేల్స్ యాప్ లో ప్రభుత్వం సూచించిన ప్రాధాన్యత కలిగిన వరి రకాల వివరాల నవీకరణ స్థితిని సమీక్షించడంతో పాటు, నూతనంగా అమల్లోకి వచ్చిన ఫర్టిలైజర్ సేల్ యాప్ వినియోగంపై డీలర్లకు అవగాహన,శిక్షణ కల్పించారు.డీలర్లు వరి రకాల వివరాల డేటా నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి సెప్టెంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.అనంతరం డిజిటల్ క్రాప్ బుకింగ్ పురోగతిపై డీసీఎస్ వాలంటీర్లతో సమీక్ష నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని వారికి సూచించారు.విత్తన,ఎరువుల డీలర్లు రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు.ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు అఖిల్,ఫయాజ్,రెడ్యానాయక్,నాగరాజు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఏఐటీయూసీ

పనిచేస్తుంది

- పోరాట ఫలితంగానే డిమాండ్లపై అంగీకారం
- కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి

**భద్రాద్రి కొత్తగూడెం(తెలంగాణ కానుక):** కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు ఆర్ఎల్సీ సమక్షంలో జరిగిన చర్చలు నిరంతర పోరాటం ఫలితంగా సింగరేణి యాజమాన్యం పలు కీలక డిమాండ్లపై అంగీకారం తెలిపిందని ఏఐటీయూసీ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి తెలిపారు. గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 8న ఏఐటీయూసీ సమ్మె నోటీసు ఇచ్చిందని అనంతరం యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపినా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగించామని తెలిపారు. ఏఐటీయూసీ ఒత్తిడితో కార్మికులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే పలు అంశాలపై అగ్రిమెంట్లు జరిగాయన్నారు. ప్రధానంగా పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించడం సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం 2025–26 వాస్తవ లాభాల ప్రకటన ట్రాన్స్‌ఫర్ల మూడేళ్ల నిబంధనలో మార్పు అర్హులైన మైనింగ్ స్టాఫ్ మైనింగ్ సర్దార్లకు ఓవర్‌మెన్ ప్రమోషన్లు వంటి అంశాలపై అంగీకారాలు సాధించామని పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో మార్పులు సింగరేణి విద్యాసంస్థల్లో సీబీఎస్ఈ సిలబస్ కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కల్పించే అంశాలపై కూడా అంగీకారం కుదిరిందన్నారు. ఖాళీ పోస్టుల భర్తీ క్యాడర్ స్కీమ్ సమస్యల పరిష్కారం మెడికల్ ఫిట్ అయిన 149 మంది డిపెండెంట్లకు నెలలోపు ఆఫీస్ ఆర్డర్లు జారీ చేయడం సొంత ఇంటి పథకం సేఫ్టీ మెటీరియల్ సరఫరా సూటబుల్ సర్ఫేస్ ఉద్యోగాలు తదితర అంశాలపై కూడా యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. కొత్త గనులతోనే సింగరేణి భవిష్యత్తు సింగరేణి సంస్థ అభివృద్ధికి రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని కొత్త బొగ్గు గనులు కేటాయించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని రమణమూర్తి కోరారు. బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి చురుగ్గా పాల్గొని కొత్త బ్లాకులు సంస్థకు దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త గనులు ఉపాధి అవకాశాలు కార్మిక సంక్షేమం ఉద్యోగ భద్రతతోనే సింగరేణి భవిష్యత్తు




బలోపేతమవుతుందన్నారు. కార్మికుల సమస్యలను ప్రచారానికే పరిమితం చేయకుండా పోరాటాల ద్వారా పరిష్కారాలు సాధించడమే ఏఐటీయూసీ విధానమని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ సాధిస్తున్న విజయాలను కొన్ని సంఘాలు ఓర్వలేక విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, ఆఫీస్ బ్యారర్స్ నితిన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో

సంక్షేమం,అభివృద్ధికి సమ ప్రాధాన్యం.



**బయ్యారం, తెలంగాణ కానుక, సెప్టెంబర్ 3.** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల్లో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిచ్చినట్లు మండల కాంగ్రెస్ నాయకులు నాశబోయిన గణేష్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలపై గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ లభించిందని అన్నారు. యువత, ఉద్యోగులు కోరుకున్న స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తితోనే ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారన్నారు.ఎ న్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు ,,రుణమాఫీ వంటి పథకాలతో ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యసాయం ప్రజా ప్రభుత్వం అదిస్తున్నదని గణేష్ తెలిపారు.

## గురుకుల విద్యార్థిని అశ్విని మృతి తీవ్ర బాధాకరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కమ్మదనం గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ బృందం, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్



**షాద్ నగర్ తెలంగాణ కానుక సెప్టెంబర్** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని కమ్మదనం ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థిని మూడవత్ అశ్విని అకాల మరణం చెందడం పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం కమ్మదనం గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అశ్విని మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గురుకులాల్లో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి మానసిక ధైర్యం, అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. అశ్విని కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ లత కిరణ్, మాజీ సర్పంచ్ నరసింహా, నాయకులు రాజు, రాఘవేందర్ రెడ్డి, గుడిసె బాలరాజు, అంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ వాసంతి

**భద్రాద్రి కొత్తగూడెం(తెలంగాణ కానుక):** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలు విద్యా అవకాశాలు పునరావాస సేవలు సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఆనందఖనిలో గురువారం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు సంబంధిత సిబ్బందికి ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ డి.వాసంతి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు ఫిజియోథెరపీ సేవలు భవిత కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాల వివరాలను వివరించారు. అలాగే సదరం సర్టిఫికెట్ ఎలా పొందాలి దాని ద్వారా లభించే వివిధ ప్రభుత్వ ప్రయోజనాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలపై తల్లిదండ్రులకు విపులంగా అవగాహన కల్పించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యాభివృద్ధి, సమగ్ర వికాసం కోసం మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పిల్లల ఇబ్బందులను గుర్తించి వారికి అవసరమైన విద్యా వైద్య పునరావాస సంక్షేమ సేవలను అందిస్తూ వారి ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.




ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు విద్య ఉపాధి సామాజిక జీవనం తదితర రంగాల్లో ముందుకు వెళ్లేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక ఉపాధ్యాయులు సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. ఈ అవగాహన సదస్సులో సిఎంఓ తుమ్మలపల్లి. రామారావు, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, మండల విద్యాశాఖ అధికారి మధురవాణి, ఆనందఖని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, డిఆర్డిఏ డిపిఓ నర్మదా, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులతో పాటు విద్యాశాఖకు చెందిన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఫిజియోథెరపిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలం లో సంబురాలు చేయాలని పిలుపు మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు

**మహేశ్వరం తెలంగాణ కానుక సెప్టెంబర్ 03**దసంక్షేమ పథకాలపై కార్యకర్తలు ప్రెస్మీట్ లు ఏర్పాటు చేయాలి, బైక్ ర్యాలీ లు చెప్పటండి..ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, దాదాపు 1000 రోజులుగా ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం సమంజసమా...?మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పై కాంగ్రెస్ సంబురాలను విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా పాలన లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై కార్యకర్తలు ప్రెస్మీట్ లు ఏర్పాటు చేయాలి, బైక్ ర్యాలీ లు చెప్పటడంతో పాటుగా 1000 రోజులు ప్రభుత్వ జీతం తీసుకోని అసెంబ్లీకి కానీ...ప్రజల్లోకి రాని ప్రతి పక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లో సంబరాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన సంబరాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా చెప్పటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా పాలనతో ముందుకు సాగుతున్న ఈ చారిత్రాత్మక సందర్భంలో, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను ఘనంగా నిర్వహించుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా నేడు తెలంగాణలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వివరించారు. అందుకే మహేశ్వరం అసెంబ్లీ మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలంలోఉన్న ప్రతి గ్రామంలో , కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రెస్‌మీట్లు నిర్వహించాలి... ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించాలి.... బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి... కాంగ్రెస్ జెండాలతో, కార్యకర్తలభాగస్వామ్యంతో సంబరాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రజలకు నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను... గత ప్రభుత్వ ముఖ్యమంత్రి



కేసీఆర్, ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, దాదాపు 1000 రోజులుగా ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం సమంజసమా...? ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రజల మధ్య ఉండటానికా..? లేక ఫామ్ హౌస్ లో...ఇంటికే పరిమితం కావడానికా...? అసెంబ్లీకి హాజరు కాకుండా, నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రజా జీవితానికి దూరంగా ఉండి ప్రభుత్వ జీతం తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధన్నారు. ప్రజల కోసం పనిచేయలేకపోతే, అసెంబ్లీకి రాలేకపోతే, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతే మాజీ సీఎం కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది...మా నాయకులు ప్రజల మధ్య ఉంటున్నారు...మా కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారు... మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాను.ఇది కేవలం సంబరం కాదు...ఇది ప్రజా పాలనకు గుర్తింపు..! ఇది సంక్షేమానికి వేడుక! ఇది తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పుకు నిదర్శనం..! ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. ప్రతి నాయకుడు ప్రజల్లో ఉండాలి. ప్రతి డివిజన్‌లో, ప్రతి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయాల సందేశం చేరాలని పేర్కొన్నారు. మల్లేష్ యాదవ్ మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

## బయ్యారం మండల ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు.

-పెద్దినేని వెంకటేశ్వరరావు.



**బయ్యారం, తెలంగాణ కానుక, సెప్టెంబర్ 3.** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా బయ్యారం మండల ప్రజలకు కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దినేని మాట్లాడుతూ ఆ శ్రీకృష్ణ భగవానుడు మన అందరి కుటుంబాలను ఆనందంతో,ఆరోగ్యంతో,ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేనని అన్నారు.ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చాన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం మనందరిపై సదా ఉండాలని కోరుకుంటున్నట్లు పెద్దినేని తెలిపారు.

## 1000 రోజుల ప్రజాపాలన.. గాంధీ భవన్‌లో అంబరాన్నంటిన సంబరాలు..

మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్.. టపాసులు, బ్యాండ్ బాజాలతో కాంగ్రెస్ శ్రేణుల సందడి..

రైతు రుణమాఫీ నుంచి ఇందిరమ్మ ఇండ్ల వరకు.. ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కార్‌కు శ్రీరామరక్ష..



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నాంపల్లి గాంధీ భవన్‌లో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీపీసీసీ తెలంగాణ మత్స్య సహకార సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ముఖ్య అతిథిగా హాజరై మెట్టు సాయికుమార్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాలుస్తూ, బ్యాండ్ బాజాల మేళతాళాలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకుని ప్రజాపాలన విజయాన్ని ఆనందంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలు, రైతులు, మహిళలు, యువత జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొస్తున్నాయని మెట్టు సాయికుమార్ అన్నారు. పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ చేరేలా కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. “ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలే బలం” అని పేర్కొన్న ఆయన.. ప్రజా సంక్షేమాన్ని మరింత విస్తరించడంతో పాటు తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజలు, పార్టీ శ్రేణులు అండగా నిలవాలని కోరారు. 1000 రోజుల ప్రజాపాలనను ప్రజల విజయంగా అభివర్ణించిన మెట్టు సాయికుమార్.. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## దొండపాడు లో భక్తిశ్రద్ధలతో బుగ్గ మల్లయ్య స్వామికి వరద పాశం కార్యక్రమం..



**(చింతలపాలెంమండలం)// తెలంగాణ కానుక:** దొండపాడు గ్రామంలో ప్రాచీన కాలం నుండి ఎంతో నమ్మకంతో, ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం, ఈరోజు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ బుగ్గ మల్లయ్య స్వామికి వరద పాశం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుగ్గ మల్లయ్య స్వామిని నమ్ముకుని, గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని కోరుతూ ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ దొంగల నాగ వేణు, దొండపాడు సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంట నారపరెడ్డి, దొంగల వీరబాబు, దొంగల భూషయ్య, దాసరి పెద్దిరాజు, ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి చల్లా శ్రీను దొంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుగ్గ మల్లయ్య స్వామిని దర్శించుకుని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలు పండాలని, దొండపాడు గ్రామం సుభిక్షంగా ఉండాలని బుగ్గ మల్లయ్య స్వామిని వేడుకున్నారు.

# రైల్వే కనెక్టివిటీతో భద్రాచలానికి కొత్త శోభ

- రైల్వే రవాణా అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్
- పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్‌లో సాకేతపురి వరకు పనులకు లైన్ క్లియర్
- రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- మంత్రి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్




**భద్రాద్రి కొత్తగూడెం(తెలంగాణ కానుక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్‌కు మరోసారి కదలిక వచ్చింది. వివిధ కారణాలతో పూర్తి ప్రాజెక్టు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ప్రస్తుత దశలో పాండురంగాపురం నుంచి మధ్యలోని సాకేతపురి(సారపాక) వరకు సుమారు 16 కి.మీ. రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి ఈ మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పూర్తి ప్రాజెక్టుకు పలు అవరోధాలు.. రైల్వే మంత్రితో జరిగిన చర్చలో పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్ ప్రస్తుత పరిస్థితిని మంత్రి తుమ్మల వివరించారు. గతంలో రైల్వే మంత్రులుగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్, మమతా బెనర్జీ, సురేశ్ ప్రభు, పీయూష్ గోయల్ హయాంలోనూ ఈ రైల్వే లైన్ ప్రతిపాదనకు అనుకూలత లభించినప్పటికీ వివిధ కారణాలతో పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని తెలిపారు. భూసేకరణ అటవీశాఖ అనుమతులు గోదావరి వంతెనతో పాటు ఇతర రైల్వే వంతెనల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు పూర్తి ప్రాజెక్టుకు ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిష్కరించి పాండురంగాపురం--మల్కన్‌గిరి పూర్తి రైల్వే లైన్‌ను నిర్మించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. సాకేతపురి వరకు ముందుగా పనులు.. పాండురంగాపురం నుంచి సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ మేర రైల్వే లైన్ నిర్మాణానికి పెద్దగా అవరోధాలు లేనందున ఈ దశలో ఆ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల కోరారు. పాండురంగాపురం--సాకేతపురి మధ్య రైల్వే లైన్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అవసరమైన భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి తెలిపారు. తుమ్మల విజ్ఞప్తికి తక్షణ స్పందన.. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. పాండురంగాపురం--సాకేతపురి మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారు. దీంతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న భద్రాద్రి ప్రాంత రైల్వే కనెక్టివిటీకి తొలి అడుగు పడినట్లయింది. భక్తులకు మరింత చేరువలో భద్రాచలం.. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశ వ్య మార్గం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. సాకేతపురి వరకు రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భద్రాచలం ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. రైల్వే కనెక్టివిటీతో భద్రాచలంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉంది. భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు భక్తులు పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి వ్యాపార అవకాశాలు మెరుగుపడనున్నాయి. పారిశ్రామిక రంగానికి రవాణా బలం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక రంగానికి కూడా రైల్వే కనెక్టివిటీ కీలకంగా మారనుంది. సింగరేణి, బీపీఎల్, వాటర్ ప్లాంట్లు, కేటీపీఎస్ తదితర పరిశ్రమలకు ముడిసరుకు ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం కానుంది. రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది. భూసేకరణకు రాష్ట్రం సిద్ధం.. కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో పాండురంగాపురం--సాకేతపురి మధ్య భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా తొలగుతున్న క్రమంలో ఈ దశలో సాకేతపురి వరకు రైల్వే లైన్ అందుబాటులోకి రావడం భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి కీలక మలుపుగా నిలవనుంది. ఆధ్యాత్మిక పర్యాటకం పారిశ్రామిక ప్రగతి స్థానిక ఉపాధి వ్యాపార అవకాశాలకు ఈ రైల్వే కనెక్టివిటీ మరింత బలాన్నివ్వనుంది.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

అవంతి కళాశాలలో యాంటీ-ర్యాగింగ్ అవగాహన సదస్సు

చట్టాలపై విద్యార్థులకు పోలీసుల దిశానిర్దేశం




**హైదరాబాద్, తెలంగాణ కానుక** విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ పరస్పర గౌరవంతో మెలగాలని, క్యాంపస్‌లలో ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు నాశనమవడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. బర్కత్‌పురాలోని అవంతి డిగ్రీ & పీజీ కళాశాల సెమినార్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'యాంటీ-ర్యాగింగ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్-ఇన్‌స్పెక్టర్లు కె. పవన్, సత్తయ్య మాట్లాడుతూ.. ర్యాగింగ్ నిరోధక చట్టాలు, వాటిని ఉల్లంఘిస్తే ఎదురయ్యే పర్యవసానాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా సోదరభావంతో ఉండాలని, కళాశాలలో ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రతకు కళాశాల యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎస్సైలు పవన్, సత్తయ్య, లేడీ కానిస్టేబుల్ పావనిలను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన




**కుత్బుల్లాపూర్ తెలంగాణ కానుక** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 291వ డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ.18 లక్షల నిధులు మంజూరు కావడంతో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మల్టీపర్పస్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, కళావతి నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పలకృష్ణ, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ సెక్రటరీ సంతోష్, గాదె వినోద్, కాలనీ సీనియర్ నాయకులు రజితా రత్నం, రజాక్, కృష్ణ, బుచ్చయ్య పతి, అచ్చమ్మ, నరసమ్మ, సంపంగి వెంకటేష్, అరుణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 22 నిషేధిత జాబితా నుంచి పేదల భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, ఇండ్లను వెంటనే తొలగించాలి

హిమాయత్ సాగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట బీ ఆర్ఎస్ పార్టీ నిరసన

ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు.. వెయ్యి రోజుల పాలనలో అన్నింటిలోనూ వైఫల్యాలే: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**బండ్లగూడ తెలంగాణ కానుక** ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే కాకుండా, ఇప్పుడు పేదలు, మధ్యతరగతి ప్రజల భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, నివాస గృహాలను 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చి వారిని మరింత ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా, 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, ఇండ్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హిమాయత్ సాగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కష్టపడి సంపాదించిన డబ్బుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసుకున్న భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, ఇండ్లను 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని అన్నారు. "ప్రజల కష్టార్జిత ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం.. అదే ప్రజల ఆస్తులపై ఆంక్షలు విధిస్తోంది. ఒక సామాన్య కుటుంబం జీవితకాలం కష్టపడి సంపాదించిన డబ్బుతో ఒక చిన్న స్థలం కొనుగోలు చేసుకుంటుంది. మరొక కుటుంబం అదే స్థలంలో ఇల్లు నిర్మించుకుంటుంది. అలాంటి ఆస్తులను 22–ఏ జాబితాలో చేర్చడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలపై జరుగుతున్న అన్యాయం" అని కార్తీక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, నివాస గృహాలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర పరిశీలన జరిపి, అర్హమైన ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్ మాట్లాడుతూ, 22–ఏ నిషేధిత జాబితా కారణంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. "ప్రజలు తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెట్టి భూములు, ప్లాట్లు కొనుగోలు చేసుకున్నారు. కొందరు అదే స్థలాల్లో నివాస గృహాలు నిర్మించుకున్నారు. ఇప్పుడు వాటిని 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోలేక, అవసరమైన సమయంలో విక్రయించుకోలేక ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రజలకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారి ఆస్తుల విషయంలోనే అనిశ్చితిని సృష్టించడం సరికాదు" అని వారు అన్నారు. "22–ఏ జాబితాలో చేర్చిన ప్రతి భూమిని ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఎలాంటి వివాదాలు లేని, అర్హత కలిగిన భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, నివాస గృహాలను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. ప్రజల కష్టార్జిత ఆస్తులపై హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని, వెయ్యి రోజుల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఉపాధ్యక్షులు నర్సనోళ్ల వెంకటేష్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవికుమార్,కోశాధికారి శాంతి కుమార్ పెంటయ్య యాదవ్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శాంతి నాయక్, ఉపాధ్యక్షురాలు శ్రీమతి మల్లీశ్వరి, సుధాకర్ గౌడ్, నవీన్ ముదిరాజ్,సంతోష్ గౌడ్, ఉదయ్ గౌడ్,చంద్రరావు, ఇంతియాజ్, ఇస్మాయిల్, శ్యాముల్,నవీన్, చంద్రశేఖర్, ప్రసాద్, ఫక్రుద్దీన్,రాజేష్ నాగరాజు, రాజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పప్పీ సుధాకర్, చంద్రశేఖర్,అశ్విన్ కుమార్, సంతోష్, సాయి రెడ్డి, యాదగిరి, ఏ వెంకటేష్, సయ్యద్ అప్రోచ్, రాజ్ కుమార్, మాలిక్,దామోదర్, పరశురాం, యాదగిరి, పెంటయ్య, టిల్లు, చంద్రశేఖర్, గణేష్, నాగరాజు, దినేష్, శ్రీధర్, నాగేందర్, బాబు, ఓం ఆదిత్య, చందు, సాయి, నటరాజ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కమ్మ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు

భక్తి పారవశ్యంలో గుమ్మడవెల్లి కొలనుగూడ అమ్మవారికి బోనాలతో మహిళల మొక్కులు

పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు




**మహేశ్వరం తెలంగాణ కానుక సెప్టెంబర్ 03** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి, కొలను గూడ గ్రామం లో మార్కమ్మ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. సర్పంచ్‌గురికెల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు, ఆధ్వర్యంలో, జరిగిన ఈ బోనాల జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువతులు తలపై బోనాల కలశాలను ఎత్తుకొని, పసుపు, కుంకుమలతో, సంప్రదాయ బద్ధంగా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాల నడుమ జరిగిన ఊరేగింపు ఆకట్టుకుంది. భక్తుల జై మార్కమ్మ పోచమ్మ నినాదాలతో గుడి పరిసరాలలో మార్మోగాయి. ఈ సందర్భంగా, గ్రామ పెద్దలు మాట్లాడుతూ... వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని, ప్రతి ఏటా ఈ బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరికెల బీరప్ప , ఉప సర్పంచ్ బండ వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండరాజు, మాజీ సర్పంచ్ గీతా గణేష్, మాజీ ఉపసర్పంచ్ విజయ శ్రీనివాస్ (పెద్ద కురుమ),రాసూరి కరణ్,(సెల్వోజి) వార్డ్ మెంబర్స్, సీనియర్ నాయకులు, బీజేపీ నాయకులు, బి.ఆర్.ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, రాక్ స్టార్ యూత్ మెంబర్స్, తో పాటు గ్రామ! పెద్దలు, చిన్నలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**అత్తాపూర్ తెలంగాణ కానుక** అత్తాపూర్, హైదర్ గూడ లోని కాకతీయ హై స్కూల్ ల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కవిత ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ వేడుకలు పాఠశాల ఆవరణాన్ని రంగురంగుల పూలతో, బెలూన్లతో అందంగా అలంకరించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత శ్లోక పఠనం, కృష్ణ భజనలు, సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే (దహి-హండి) కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు చూపిన ధర్మ మార్గాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు నేటి తరానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల భద్రతను పెంపొందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర డీజీపీ కి సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్,అభిప్రాయ్ ల వినతిపత్రం



**హైద్రాబాద్ సెప్టెంబర్ 3:**తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల జరిగిన విషాద సంఘటనల నేపథ్యంలో మహిళల భద్రతను పెంపొందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి (లాడ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ కు సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్ లు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు గురువారం సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్ ప్రతినిధులు ఎల్.ఎం.చౌధరి, అశోక్ కుమార్, సురేష్ పండిట్, జీ.డి.పాఠక్, బినీత్ సింగ్ లు డిజిపి ని కలిసి వినతి పత్రం సమర్పించాయి. తెలంగాణలో ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మరియు సంస్థాగత జవాబుదారీతనం కోసం అంకితమైన పౌర సమాజ సంస్థల సమిష్టి ప్రాతినిధ్యమైన సిటిజన్ ఫోరం (తెలంగాణ), జన్ సేవా సంఘ్, మరియు అభిప్రయ్ తరపున విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ యొక్క నిరంతర ప్రయత్నాలను మరియు షీ టీమ్స్ వంటి కార్యక్రమాలను మేము అభినందిస్తూనే, ఇటీవల జరిగిన దారుణ సంఘటనలు, ఉద్యోగాలు చేసే మహిళలు తమ నివాస ప్రాంతాలలో లేదా వాట సమీపంలో కూడా ఎదుర్కొంటున్న తీవ్రమైన భద్రతాపరమైన లోపాలను ఎత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ బలహీనతలను వ్యవస్థాగతంగా పరిష్కరించడానికి పలు చూచనలు చేశారు. ఈ సంస్థలన్నీ, ఈ సంస్థకు స్ఫూర్తి అయిన వి.కె. సింగ్మార్గదర్శకత్వంలో నడుస్తున్నాయి.

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



**హైద్రాబాద్ సెప్టెంబర్ 3:** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో నాచారం లోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉమారాణి మరియు లలితా సహస్రనామ పారాయణ భజన మండలి ఆధ్వర్యంలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని , ఈ శివలింగములు స్థాపన చేసేదమని, ఆసక్తి గల మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు..

# మనోహర్ రెడ్డి అవినీతి చిట్టా ఇదేనా..? బీఆర్ఎస్ సీనియర్ నాయకుల ప్రశ్నలు..?

**తాండూర్, తెలంగాణ కానుక :** వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఏం చేస్తున్నారో..? ఇటీవల కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చక్కగా చెప్పారు.మనోహర్ రెడ్డి ఎకరాలు కొని బకరా లకు అమ్ముతున్నాడనీ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటంలో మన ఎమ్మెల్యే ఎంత ముందరో అర్థమవుతోందని తాండూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజుగౌడ్, నర్సిములు, నరేందర్ గౌడ్, బషారత్, శోభారాణి జ్ పరిమళ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజా సేవ కంటే భూముల వ్యవహారమే చాలా ఇష్టం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యే.. ఆయన కుమారుడు.. మరో వైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ఫ్యూచర్ సిటీ వద్ద తుమ్మలూరులో 24 ఎకరాల వివాదాస్పద భూమిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుమారుడు కొనుగోలు చేసి విక్రయాలు చేస్తున్నది నిజం కాదా..? అని ప్రశ్నించారు. ఈ భూమిపై సీబీఐ కేసు ఉంది. భూమిని ఎస్బీఐ బ్యాంకులో ఒక బంగారం వ్యాపారి తనఖా పెట్టి రుణాలు కూడా తీసుకున్నారని..ఎఈ భూమిపై హైకోర్టులో కేసులు ఉన్నాయి. అక్కడ ఎలాంటి విక్రయాలు చేయవద్దు అని హైకోర్టు స్టే కూడా విధించింది. అయినా ఎమ్మెల్యే కుమారుడు 5 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేశారు. వివాదాల్లో ఉన్న 24 ఎకరాలు కొనుగోలు చేయడంతో పాటు పక్కనే ఉన్న అటవీ భూమిని కూడా కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే హోదాలో మనోహర్ రెడ్డి ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారని.. మరి మనోహర్ రెడ్డి తన నిజాయితీని నిరూపించేందుకు రాజీనామా చేస్తారా..? అని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ భూమి కబ్జా హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఓపెన్ ల్యాండ్ ప్రభుత్వం భూమి 33 ఎకరాలు మనోహర్ రెడ్డి నిర్వహించే జేబీ ఇన్‌ఫ్రా కంపెనీ ద్వారా కొనుగోలు చేసింది నిజం కాదా..? ఎకరాల కొద్దీ ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి గజాల్లో మార్చి అనేక మందికి అమ్మేందుకు విక్రయాలు చేసింది నిజం కాదా..? జేబీ కంపెనీ 33 ఎకరాలు ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు తేల్చిన




విషయం నిజం కాదా..? అక్రమ ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టింది నిజం కాదా..? దర్జాగా 33 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమాయకులకు విక్రయించి ఏమి తెలియ నట్లు నటించడంలో మనోహర్ రెడ్డి దిట్ట అని పేర్కొన్నారు. దీనికి మనోహర్ రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో 250 ఎకరాలు స్వాహా.. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మర్రి మండలం వీర్లపల్లి గ్రామం, మోమిన్ న్‌పేట్ మండల పరిధిలోని కేసారం, ఎస్పల్ల గ్రామాలలో మొత్తం 250 ఎకరాల వివాదాస్పద భూమిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బాగస్వామిగా ఉన్న జేబీ కంపెనీ కొనుగోలు చేసింది నిజం కాదా..? ఈ భూమిలో జేబీ ప్రైవేట్ పేరుతో ప్లాట్లు చేసి వందల మంది అమాయకులకు విక్రయిం చింది నిజం కాదా..? అంటూ ప్రశ్నించారు. ఈ భూమిపై వికారాబాద్ కోర్టుల్లో కేసులు పడ్డాయి. కేసు వాయిదాగా వందల సంఖ్యలో బాధితులు కోర్టుకు వస్తున్నారు. వివాదాల్లో ఉన్న భూమిని కొనుగోలు చేసి వాటిని వందల సంఖ్యలో ప్రజలకు విక్రయించి అమాయకులకు పాల్పడింది నిజం కాదా..? మరి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తారా..? అంటూ పేర్కొన్నారు. డిసిసిబి బ్యాంకుకు చైర్మన్‌గా ఏం చేశారు? జిల్లా చైర్మన్ హోదాలో ఎలాంటి టెండర్లు లేకుండా సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్మించే గోదాములు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్‌లను భాస్కర్ రెడ్డి అనే కాంట్రాక్టర్‌కు కట్టబెట్టారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున అవినీతి జరిగింది. గోదాము లు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్‌ల నిర్మాణం ఎక్క డికక్కడ ఆగిపోయింది. వాటిని నిర్మించే కాంట్రాక్టర్ పత్తా లేకుండాపోయారు. పనులను పూర్తి చేయాలని మనోహర్ రెడ్డి హైదరా బాద్‌లోని కాంట్రాక్టర్ ఇంటికి పోయి అడుక్కున్న విషయం నిజం కాదా..? అవినీతి అక్రమాలకు పాల్పడక పోతే మనోహర్ రెడ్డికి ఎందుకు భయం..? మనోహర్ రెడ్డి అవినీతి కారణంగా అనేక సహకార సంఘాలు పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లాయి. దీనికి బాధ్యత వహించి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అంటూ ప్రశ్నించారు.

## కాజీపేటలో నేటి నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వైభవోత్సవాలు

సెప్టెంబర్ 4 - 12 వరకు భగవద్గీత బోధనలు, చిన్నారులకు శ్లోకల పఠన పోటీలు



**కాజీపేట, తెలంగాణ కానుక** శ్రీ కృష్ణాష్టమి పర్వదినం - పురస్కరించుకొని శ్రీ కృష్ణుని దివ్య సందేశాలను సమాజానికి చేరవేసే లక్ష్యంతో ప్రబోధ సేవా సమితి-ఇందు జ్ఞాన వేదిక, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాజీపేట రైల్వే క్వార్టర్స్‌లో (రైల్వే స్టేషన్ సమీపంలో) సెప్టెంబర్ 4 నుంచి 12 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు వెంకటాచార్యులు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శ్రీకృష్ణ పరమాత్మ మహిమ, భగవద్గీతలోని ఆధ్యాత్మిక, నైతిక విలువలపై ప్రత్యేక బోధనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నేటి యువతలో ధర్మబద్ధమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించేందుకు భగవద్గీత బోధనలు ఎంతో దోహదపడతాయని వెంకటాచార్యులు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులకు భగవద్గీత శ్లోకాల పఠన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీకృష్ణుని ఆశీస్సులతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సొంతం చేసుకోవాలని వెంకటాచార్యులు కోరారు. ఈ మహోత్సవాల నిర్వహణకు శశికాంత్ రెడ్డి, రాధిక, రాజలింగం, దివ్య, రాజు, భార్గవి, ప్రేమలత, కుమార్ తదితర కమిటీ సభ్యులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

## నార్సింగి సర్కిల్ ల్లో సర్ మెగా హియరింగ్

నోటీసులు అందుకున్న ఓటర్లు హాజరు కావాలి

డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి



**నార్సింగి తెలంగాణ కానుక** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27 వ తేదీ నుండి ఓటర్లకు నోటీసులు అందజేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకు హియరింగ్ కు హాజరు కాని ఓటర్లు ఎవరైనా ఉంటే వారందరి కోసం ఈ నెల 5వ తేదీ మరియు 6వ తేదీన మెగా హియరింగ్ నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో మణికొండ కమ్యూనిటీ హాల్, నేక్నాంపూర్ కమ్యూనిటీ హాల్, నార్సింగి సర్కిల్ కార్యాలయం, కోకాపేట్ వార్డ్ కార్యాలయంలో (ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు) హియరింగ్ కు హాజరు కావాలని, లేని పక్షంలో సకాలంలో సరైన ధ్రువ పత్రాలు సమర్పించని వారి ఓటు ఓటరు జాబితా నుండి పేర్లు తొలగించబడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలనీ అసోసియేషన్ సంఘాలు ఓటర్లకు సరైన అవగాహన కల్పించాలని కోరారు.

## ఎమ్మెల్యే మనోహర్ రాజీనామా చేయాలి

--బీఆర్ఎస్ నాయకులు డిమాండ్

**తాండూర్, తెలంగాణ కానుక :**దవికారాబాద్ జిల్లా తాండూరులో ఇసుక అక్రమ రవాణా ఎవరి కనుసన్నల్లో నడుస్తోందని ప్రశ్నించ్చారు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజుగౌడ్, నర్సిములు, నరేందర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్, పోలీసులు నిత్యం దాడులు చేస్తున్నా ఇసుక రవాణా ఆగడం లేదన్నారు. తాండూరులో ఎర్రమట్టి మాఫియా ఎవరి అండతో నడుస్తోంది. తాండూరు చుట్టూ ఉన్న గుట్టలు నేల మట్టం అయ్యాయి.క్యాంపు ఆఫీసు చుట్టూ మట్టి కొండలు మాయమ య్యాయి.అక్రమార్కులను రక్షిస్తున్నది ఎవరు..? అని ప్రశ్నించారు. చందనవంచ గ్రామం నుంచి పోలీసు బందోబస్తు పెట్టి మరి ఇసుకను తరలించింది ఎవరు..? చందనవంచ నుంచి ఒక సిమెంట్ పరిశ్రమకు 500 టిప్పర్ల ఇసుకను తరలించింది ఎవరు..? యాలాల మండలం శివసాగర్ ప్రాజెక్టు నుంచి టిప్పర్ల ద్వారా అనుమతి లేకుండా ఇసుకను ఎవరు తరలిస్తున్నారు..?.. వీటిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కళ్ల ముందు అక్రమాలు జరుగుతున్నా అరికట్టలేని మనోహర్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. దుకాణాల నిర్మాణానికి నిధులు ఎక్కడివి.. టెండర్లు వేయరా.. దుకాణం దారుల ఎంపిక ఎలా చేశారు అనే వాటికి సమాధానం




లేదన్నారు. ఆలయాల ఖాళీ స్థలాల్లో దుకాణాల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందన్నారు. వందేళ్ల తాండూరు మున్సిపల్ చరిత్రలో మొదటి సారి కోఆప్షన్ సభ్యులను రూ.10 లక్షలకు అమ్ముకున్నారనే ఆరోపణలు.తాండూరు--వికారాబాద్ రోడ్డు నిర్మించిన ఏడాదిలోనే రెండు మార్లు కొట్టుకుపోయింది. ఈ రోడ్డు నిర్మాణ బడ్జెట్‌ను రూ.52 కోట్ల నుంచి రూ.101 కోట్లకు పెంచారు. తాండూరులోని ఆల యాలను కూడా వదలడం లేదు.ఆలయాల ఖాళీ స్థలాలను వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఒక్కో ఆలయం వద్ద రూ.కోట్లను వసూలు చేస్తున్నారు. దుకాణాల నిర్మాణం పేరుతో రూ.కోట్లు వసూలు చేసి ఏం చేస్తున్నారు? ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, సెప్టెంబర్, 03, తెలంగాణ కానుక ప్రతినిధి** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ధర్మ పరిరక్షణ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన పవిత్ర పర్వదినమే జన్మాష్టమి అని పేర్కొన్నారు ఉట్ల పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు శాంతి ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నామ తెలిపారు

## ఖానాపూర్ విద్యా వికాస్ హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నార్సింగి తెలంగాణ కానుక** రంగారెడ్డి జిల్లా గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్ లోని విద్యా వికాస్ హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందస్తు కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం పాఠశాల ఆవరణాన్ని పూలతో, బెలూన్లతో అందంగా అలంకరించి చిన్నారులు బాలకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు భగవద్గీత శ్లోక పఠనం, కృష్ణ భజనలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాములు మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు చూపిన ధర్మ మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలి

: సిఎంసి కమిషనర్ సృజన



**నార్సింగి తెలంగాణ కానుక** నిమజ్జన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సిఎంసి కమిషనర్ సృజన గురువారం నార్సింగి సర్కిల్ పరిధిలో పర్యటించిన కమిషనర్ నెక్నాంపూర్ బేబీ పాండ్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను మరియు మణికొండ చిత్రపురి కాలనీలో మోడల్ రోడ్డు పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎమ్‌సి) కమిషనర్ డా. జి. సృజన ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి ఐఏఎస్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాబోయే వినాయక చవితి నవరాత్రుల ముగింపు నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని నెక్నాంపూర్ బేబీ పాండ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ ) కమిషనర్ డా. జి. సృజన, ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, ఐఏఎస్‌లతో కలిసి ఉన్నతాధికారుల బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో అడిషనల్ కమిషనర్ (శానిటేషన్), శేరిలింగంపల్లి జోన్ సూపర్‌ఇంటెండింగ్ ఇంజనీర్, నార్సింగి డిప్యూటీ కమిషనర్ నార్సింగి సర్కిల్ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. భద్రత మరియు లైటింగ్: నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా మరియు హైమాస్ట్ లైట్లను అందుబాటులో ఉంచాలన్నారు. శానిటేషన్ (పారిశుధ్యం): చెరువు పరిసర ప్రాంతాల్లో పారిశు ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని స్పష్టం చేశారు ట్రాఫిక్ నియంత్రణ: నిమజ్జన ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసులతో కలిసి ముందస్తు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. నెక్నాంపూర్ చెరువు తనిఖీ అనంతరం కమిషనర్ బృందం మణికొండ (వార్డు 127) లోని చిత్రపురి వద్ద గల మోడల్ రోడ్డును సందర్శించింది. అక్కడ కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను మరియు రోడ్డు నిర్వహణ పనులను సమీక్షించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రోడ్లపై గుంతలు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఆర్సింగి డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యమే దిశ.. క్రమశిక్షణే విజయానికి బాట

మోడల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తకోట సిఐ ఓడి రమేష్

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ ఓడీ రమేష్




**పెబ్బేరు, సెప్టెంబర్ 3 ( తెలంగాణా కనుక న్యూస్ ):** విద్యార్థులు చదువుకునే దశ నుంచే జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొత్తకోట సీఐ ఓడీ రమేష్ సూచించారు. పెబ్బేరు మండలంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఓడీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ భవిష్యత్‌కు పునాది వంటిదని, ఈ సమయంలో చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్‌కు బాటలు పడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, వారి ఆశయాలను గుర్తించి ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద ఆన్‌లైన్ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, విద్యపై ఏకాగ్రత సాధించాలని సీఐ రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తూర్పుంటి నరేష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్పష్టమైన వ్యూహం, విలువల కలయికే విజయ రహస్యం

**- ఘనంగా శ్యామలాదేవి డిగ్రీ కళాశాల స్నాతకోత్సవం**

**- నిత్యం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి: ప్రొఫెసర్ కె.వి. చలపతి**

**హైదరాబాద్, తెలంగాణ కానుక** స్పష్టమైన దూరదృష్టి (విజన్), పక్కా వ్యూహం (స్ట్రాటజీ), నైతిక విలువల కలయికతోనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ కె.వి. చలపతి పేర్కొన్నారు. బర్కత్ పుర లోని శ్రీమతి ఎ. శ్యామలాదేవి మహిళ డిగ్రీ కళాశాల పట్టభద్రుల స్నాతకోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. మనిషికి పరిపూర్ణ జ్ఞానం నాలుగు మార్గాల ద్వారా లభిస్తుందని ప్రొఫెసర్ చలపతి వివరించారు. గురువుల ద్వారా పావు వంతు, స్వీయ కృషితో పావు వంతు, తోటి మిత్రులతో చర్చల ద్వారా పావు వంతు లభిస్తే... మిగిలిన పావు వంతు జ్ఞానం నిరంతర జీవితానుభవాల ద్వారా సమకూరుతుందన్నారు. అయితే కేవలం కాలం గడవడం మాత్రమే అనుభవం కాదని, నిత్యం నేర్చుకునే తత్వం ఉండాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ కొత్త నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని ఎంతవరకు అలవర్చుకున్నామో విద్యార్థులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, చదువు చెప్పిన కళాశాల ఉన్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఓయూ కామర్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సమాజ వికాసంలో మహిళా విద్య, వాణిజ్య రంగం (కామర్స్) అత్యంత కీలకమని తెలిపారు. ఉన్నత విద్యలో బాలికల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగడం శుభపరిణామమన్నారు. సైన్స్, టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినప్పటికీ, ఉత్పత్తులను ప్రజలకు చేరవేసే కామర్స్ నిత్యజీవితంలో భాగమైపోయిందని గుర్తుచేశారు. కొవ్వొత్తిలా కరిగి విద్యార్థులకు మార్గదర్శనం చేసే గురువులను, వారి కోసం త్యాగాలు చేసిన తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని హితవు పలికారు. జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలకు భయపడకుండా, వాటిని విజయానికి సోపానాలుగా



మలచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్. పద్మజ మల్లికార్జున్, కార్యదర్శి నివేదిత కుమార్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రిన్సిపాల్ బి. లావణ్య కుమారి, అధ్యాపక బృందం, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు.

## వెయ్యి రోజుల పాలనకు కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సాహం

**పెబ్బేరులో ఘనంగా బైక్ ర్యాలీ.. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**



**పెబ్బేరు, సెప్టెంబర్ 3 (తెలంగాణ కానుక న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్, బీజేపీ నేతలు తాము అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి, పెబ్బేరు మండల ఇన్‌చార్జి బ్రహ్మం, పీసీసీ ఇన్‌చార్జి తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెబ్బేరు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన విజయోత్సవ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు చేతబూని, నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొనడంతో పట్టణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నేతలు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతవరకు కృషి చేశారో బీఆర్ఎస్ నేతలు ముందుగా ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రజలు ఇప్పటికే తమ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. వాస్తవాలను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో ఆ పార్టీ నేతలు ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై సమాధానం చెప్పకుండా కాంగ్రెస్‌ను విమర్శించడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పాలన సాగిస్తోందని నాయకులు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ తదితర ఆరు గ్యారంటీల ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ రైతు రుణమాఫీతో పాటు పంట బోనస్‌ను కూడా ప్రభుత్వం సకాలంలో అందిస్తోందని స్పష్టం చేశారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేశాం. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను పటాపంచలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధినే రెండు కళ్లుగా చేసుకుని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగాపురం బి. రామచంద్ర రెడ్డి, యుగంధర్ రెడ్డి, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రణధీర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రామన్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, మోతె రాములు, కౌన్సిలర్లు తాటికొండ కృష్ణ, శివ సాయి, షకీల్, భాను ప్రకాష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, దారపోగు వెంకటేష్, తోమలపల్లి అశోక్ కుమార్, శివ, సునీల్ కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్‌ది రైతు సంక్షేమం.. కాంగ్రెస్‌ది రైతు విధ్వంసం

**రైతు బంధు, రైతు బీమా దేశానికే దిక్సూచి.. 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దే:**

**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**పెబ్బేరు సెప్టెంబర్ : 3( తెలంగాణ కానుక న్యూస్** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి అమలు చేసిన రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే దిక్సూచిగా నిలిచాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేస్తే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయాన్ని విధ్వంసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతుల ఆగ్రహం, ప్రజావ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వం పతనం కావడం తథ్యమన్నారు. కేసీఆర్ హయాంలో రైతుల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం పెరిగాయని తెలిపారు. తెలంగాణను వలసల రాష్ట్రం నుంచి పాడిపంటల రాష్ట్రంగా మార్చారని, దేశంలోనే తొలిసారిగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని నిరంజన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో మాత్రం రైతులు యూరియా కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. 50 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అందరికీ అమలు చేయలేదని ఆరోపించారు. పాలమూరుకు సాగునీటిపై నిర్లక్ష్యంపాలమూరు ప్రాంతానికి దశాబ్దాలుగా సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రొఫెసర్ జయశంకర్ గణాంకాలతో ప్రజలకు వివరించారని గుర్తుచేశారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో



తెలంగాణను సాధించి అభివృద్ధి వైపు నడిపించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. "33 నెలల పాలనలో ఒక్క ఎకరానికైనా అదనంగా సాగునీరు అందించలేని దుస్థితి నెలకొంది. పాలమూరు పౌరుషం లేని రేవంత్‌రెడ్డికి జిల్లా సమస్యలు పట్టడం లేదు" అని విమర్శించారు. "ఢిల్లీకి మూటలు.. మనకు ఉట్టి మాటలు" రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై మంత్రులకే విశ్వాసం లేదని అన్నారు. ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాల్సిన అవసరం లేదని, వారి అనుచరులే పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ విషయాలను బయటపెడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో 33 నెలల్లో రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ అమలు చేసిన రైతు సంక్షేమ పథకాలను కొనసాగించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ జెడ్పీటీసీ కర్రెస్వామి, మండల అధ్యక్షులు వనం రాములు వనం రాములు,పట్టణ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ , హరిశంకర్‌నాయుడు, మన్యం, సౌజన్య దిలీప్ రెడ్డి, పలుస శంకర్‌గౌడ్, రాజశేఖర్, వెంకటస్వామి, పృథ్వీనాథ్, వడ్డే రమేష్ శ్రీరంగ పూరం నాయకుల తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణుడి వేషాల్లో చిన్నారుల సందడి.. మాంటిస్సోరిలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

**గోపికల వేషధారణలో బాలికలు.. రాధాకృష్ణుల పాటలకు నృత్యాలు.. ఉట్టి కొట్టి సంబరాలు**

**పెబ్బేరు, సెప్టెంబర్ 3: (తెలంగాణా కానుక న్యూస్)** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని ముందస్తుగా ఉట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో చిన్నారులు సంప్రదాయ వేషధారణలతో సందడి చేశారు. విద్యార్థినులు గోపికల వేషధారణలో, సంప్రదాయ దుస్తుల్లో అలరించగా.. విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాధాకృష్ణుల పాటలకు చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేసి, అనంతరం ఉట్టి కొట్టి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డి. రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకుని వాటిని పరిరక్షించేలా ముందుకు



సాగాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వారిలో విలువలను పెంపొందించవచ్చని అన్నారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పెద్దేముల్ తండాలో ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం

**--స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**--తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూర్, తెలంగాణ కానుక :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, పల్లకి సేవ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పల్లకి సేవ, హోమ కార్యక్రమాల్లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు



స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకాంక్షించారు.

## పీఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జల్లెపల్లి లో ఘనంగా మాక్ అసెంబ్లీ



**ఖమ్మం, సెప్టెంబర్, 03, తెలంగాణ కానుక ప్రతినిధి:** బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు విద్యార్థులకు అవగాహన తిరుమలాయపాలెం:మండల పరిధిలోని పీఎం శ్రీ జల్లెపల్లి పాఠశాలలో విద్యార్థుల అవగాహన కొరకు సాంఘిక శాస్త్ర సోషల్ ఉపాధ్యాయులు సిహెచ్ పుల్లయ్య, యమ్ సురేష్ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు ఈ విశేష కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారా రాజేష్ గారు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బందితో పాటు సాంఘిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు మరియు స్థానిక మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు వివిధ పాత్రల్లో జీవించారు కొందరు ముఖ్యమంత్రిగా మరికొందరు మంత్రులుగా స్పీకర్ గా ప్రతిపక్ష నాయకులుగా బాధ్యతలు స్వీకరించి అచ్చం నిజమైన అసెంబ్లీని తలపించేలా సభను నడిపించారు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు స్కీమ్స్ మరియు ఇతర సామాజిక అంశాలపై ప్రతిపక్ష పాత్రధారులు అధికార పక్షాన్ని నిలదీశారు దీనికి అధికార పక్ష మంత్రుల పాత్రల్లోని విద్యార్థులు అంతే బాధ్యతాయుతంగా సమాధానాలు ఇస్తూ సభను విజయవంతంగా నడిపించారు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల స్పందన ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధారా రాజేష్ గారు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ సోషల్ సబ్జెక్టులో భాగమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరుపై విద్యార్థులకు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు భవిష్యత్తులో దేశ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు సమాజం పట్ల అవగాహన పెంచుకునేందుకు ఇటువంటి ప్రయోగాత్మక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి అని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను వారి వాక్చాతుర్యాన్ని పాఠశాల సిబ్బంది సాంఘిక శాస్త్ర ఫోరం సభ్యులు మరియు మీడియా వారు ఎంతగానో అభినందించారు మాక్ అసెంబ్లీకార్యక్రమం లో భాగంగా స్పీకర్ గా 10 తరగతి విధార్థిని ప్రవల్లిక ముఖ్యమంత్రి గా అశ్రీత ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు గా 10 తరగతి క్లాస్ విద్యార్థిని రాచకొండ అక్షిత మరియు అకిరానంద, 7 తరగతి క్లాస్ కి చెందిన వెంకటేష్ మరియు యమ్ యల్ ఏ లు గా పలు తరుగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

## కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి..

**శ్రీ విద్యా ప్లే స్కూల్‌లో ఘనంగా జన్మాష్టమి వేడుకలు**





**పెబ్బేరు, సెప్టెంబర్ 3 (తెలంగాణ కానుక):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీ విద్యా ప్లే స్కూల్‌లో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం మాధురి రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు సంప్రదాయ వేషధారణలతో సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా విద్యార్థినులు గోపికల వేషధారణలో, సంప్రదాయ దుస్తుల్లో అలరించగా.. విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాధాకృష్ణుల పాటలకు చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా చిన్నారులు చేసిన ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్నారులకు పరిచయం చేయడమే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. పండుగల ద్వారా చిన్నారుల్లో సంప్రదాయాల పట్ల ఆసక్తి, ఐక్యతా భావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాధురి రాఘవేంద్ర, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

Printed, Published and owned by Vakiti Ramesh, Printed Mani Raghava Printers #A-20, Vambay Colony, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy Dist, Telangana. Published H.No.2-1-108/1, 2nd Floor, Upper pally, Rajendra Nagar, Ranga Reddy Dist.TG-48, Editor Vakiti Jyothi, Cell : 8008887362, RNI NO:TELTEL/2023/85625, Email-telanganakanukatelugudaily.com